క్లుప్తంగా

రేపు చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో రేపు(మంగళవారం) లబ్ధిదారులకు మంజూరైన 28 కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడిచర్ల గ్రామానికి 9, అన్సాన్‌పల్లి 1, చిన్నతూండ్ల 4, కొండంపేట 6, మల్లారం 2, నాచారం 4, పెద్దతూండ్ల 1, వల్లెకుంట 1 మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ పత్రాలతో పాటు రెవెన్యూ స్టాంప్‌ను తీసుకురావాలని సూచించారు.

రేపు సేవాలాల్ జయంతి

మహాముత్తారం: ఈ నెల 28న మండలంలోని పెగడపల్లిలో నిర్వహించే సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లంబాడీలతో పాటు మల్హర్, భూపాలపల్లి, గొల్ల బుద్దారం గ్రామాలకు చెందిన లంబాడీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చర్య తీసుకోవాలి

భూపాలపల్లి అర్బన్: ఇటీవల మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏబీవీపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి దాడి చేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రావణ్‌కుమార్‌పై చర్య తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కమిటీ సభ్యుడు వేల్పుల రాజ్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులను 48 గంటల ముందే అరెస్టు చేసి 72 గంటల పాటు నిర్బంధించి విడుదల చేశారని తెలిపారు. పట్టణంలో ఏబీవీపీ కార్యకర్త గుజ్జుల ప్రేమ్‌కుమార్ ఇంట్లోకి టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రావణ్‌కుమార్ అక్రమంగా చొరబడటమే కాకుండా అతనిపై కుటుంబ సభ్యుల సమక్షంలో దాడి చేశారని తెలిపారు. జిల్లా ఎస్పీ దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేకుంటే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ప్రేమ్‌కుమార్, నక్క శివాజీ, గోవుల కృష్ణ, వికాస్, సుశాంత్, అనిల్ పాల్గొన్నారు.

నియామకం



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీని ప్రజా, దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. సభ్యులుగా వడ్లకొండ రాజయ్య, మంద సమ్మయ్య, నిట్టూరి సంతోష్, శంకర్ తదితరులను నియమించారు. త్వరలో విగ్రహ ప్రతిష్ట చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

కమిటీ ఎన్నిక



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియా కాకతీయఖని టిప్పర్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా కేంద్రంలో ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పుట్ట రవీందర్, ఉపాధ్యక్షుడిగా రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా సబ్బని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బొడ్డు కుమార్, కోశాధికారిగా వడ్లకొండ మధునయ్య, కమిటీ సభ్యులుగా బొమ్మన తిరుపతి, సబ్బని నారాయణ, మేడుదుల రాజేందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. మాజీ అధ్యక్షుడు శ్రీరాములు, యాజమానులు గంపల రాములు, రొడ్డ రవీందర్, రాంరెడ్డి, నారా యణ, కిష్టయ్య మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



మంగపేట: మండలంలోని కమలాపురం బీల్ట్ పంక్షన్‌హాల్‌లో మార్చి 5న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని ఉద్యమకారులు ఆదివారం పిలుపునిచ్చారు. మండల కేంద్రం పరిధిలోని గంపోనిగూడెంలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం ఎండీ అఫ్జల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన మండల పరిధిలోని ఉద్యమకారులు సమావేశమై గత అనుభవాలను చర్చించి ప్రస్తుత పరిస్థితులలో ఉద్యమకారులు ఎదుర్కొంటున్న స్థితి గతులపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు గాదె శ్రీనివాస్, కాటూరి సుగుణ, కుంట ఏడుకొండలు, కుర్బాన్‌అలీ, నూనె లింగయ్య, వాసుదేవమూర్తి, మల్లికంటి శంకర్, రాజేందర్, ఆళ్ల రాణి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వెంకటాపురం(ఎం): సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. గురువులతో పాటు విద్యార్థులు ఆలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. 20 ఏళ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గురువులను సన్మానించారు. పాఠశాలకు బ్యాండ్ మేళను పూర్వ విద్యార్థి మంద సుభాష్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, వేణుకుమార్, రాజయ్య, పార్థసారథి, హనుమంత రెడ్డి, లీలావతి, సుజాత, సుదర్శన్, సారంగపాణి విద్యార్థులు పల్నాటి సురేష్, గాజుల శ్రీనివాస్, రాజ్‌కుమార్, అల్లాడి మహిపాల్ రావు, విద్యార్థినులు కవిత, స్వప్న, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, బొంతల లక్ష్మి, సాదరాజ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1986–87 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కో ఆపరేటివ్ సొసైటీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. చదువుకున్న రోజుల్లో చేసిన అల్లారులు, చిలిపి పనులను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్య, ఆర్‌వీ సత్యనారాయణ, గద్దల వెంకటేశ్వర్లు, బాలసాని మధు, కోటిరెడ్డి, తాజుద్దీన్, గ్యానం రవీందర్, ధనపనేని వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి



విరాళం అందిస్తున్న దాతలు

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలంలోని పస్రా పంచాయతీ పరిధి రాంపూర్‌లో నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్ అన్నారు. ఆదివారం భాక్య సుమలత–సక్కునాయక్ దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.10,016లను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బూర సురేందర్, జక్కు రవి, వేణు, శ్రీనివాస్, జగదీశ్, సత్యనారాయణ, రాజమౌళి, భిక్షపతి, నర్సయ్య, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎస్సై భవానిసేన్

వలిమెల: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఇన్‌చార్జ్ ఎస్సై పీవీఎస్ భవానిసేన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా ఆదివారం మండలంలోని దమ్మూరులో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చట్ట విరుద్ధమైన పనులు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ అజాహార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంజయ్‌ని విమర్శించే స్థాయి లేదు



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

కాటారం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని విమర్శించే స్థాయి కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డికి లేదని బీజేపీ నాయకులు అన్నారు. బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేయడంతో పాటు, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం కాటారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై బైఠాయించి బీఆర్ఎస్ పార్టీ, చల్ల నారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ ఆస్తుల సంపాదనే ధ్యేయంగా పార్టీలు మారుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న చల్ల నారాయణరెడ్డికి బండి సంజయ్‌ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఎలాంటి రక్షణ, గన్‌మెన్‌లు లేకుండా గడపగడప తిరుగుతూ పాదయాత్రలు చేపడుతున్నారని, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. నారాయణరెడ్డి గన్‌మెన్‌లు లేకుండా ప్రజల వద్దకు వెళ్లగలడా అని ప్రశ్నించారు. దమ్ముంటే కేసీఆర్‌తో మాట్లాడి కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి నీరు అందించేలా చూడాలని సవాలు చేశారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ ఆందోళనలో నాయకులు దుర్గం తిరుపతి, గోనె రాజిరెడ్డి, దోమల సమ్మయ్య, బొంతల రవి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, జాడి లక్ష్మణ్, పూర్ణచందర్, కిషన్‌తో తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆరె సంక్షేమ సంఘం 2023 నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆరెకులాలనికు పెద్దపీట వేస్తున్నట్లు గుర్తు చేశారు. త్వరలోనే ఆరెకులాల కోసం జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాలును నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెక్షత్రియ సంఘం, నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చేయూత

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో నివాసముంటున్న మహమ్మద్ అనీఫ్ అనే యువకుడు ఐదు సంవత్సరాల క్రితం కోతుల దాడిలో ప్రమాదానికి గురై నడుముకు బలంగా దెబ్బ తగలడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో అంగన్‌వాడీ టీచర్ అరుణ ఆ యువకుడి పరిస్థితిని ఫోన్‌లో వీడియో తీసి జిల్లా ఇన్‌చార్జ్ బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామికి పంపింది. ఈ వీడియోను ఆస్ట్రేలియలో ఉంటున్న కొందరికి సామాజిక మాధ్యమం ద్వారా పంపించారు. స్పందించిన ఎన్నారై ఉద్యోగులు బాలుడికి రూ.40వేలను వైద్య ఖర్చుల కోసం పంపించారు. అదే విధంగా యువకుడి పరిస్థితిని చూసి చెలించిపోయిన అంగన్‌వాడీ టీచర్ తన వంతుగా రూ.10వేల సాయం ప్రకటించింది. ఈ మొత్తాన్ని జిల్లా ఇన్‌చార్జ్ సంక్షేమ అధికారి శామ్యూల్ చేతుల మీదుగా అనీఫ్‌కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ.. యువకుడు మళ్లీ మాములు మనిషిగా నడవాలంటే ఇంకా రూ.2లక్షల వరకు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా సాయం చేస్తే పునర్జన్మను ప్రసాదించిన వారవుతారని అన్నారు. బాలుని సహాయం చేసిన వారిలో ఎన్నారైలు బూరుగు యశ్వంత్ రెడ్డి, సౌరభ్, నాగరాజు, జీవన్ తేజ, రాంషా, విజయ్, అరవింద్, ఆదిత్య, ప్రశాంత్, నరసింహ, శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్ అరుణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్పీపీఓ మొహినొద్దీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

‘నల్లెల’ మృతి పార్టీకి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ములుగు రూరల్(గోవిదంరావుపేట): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల్ల కుమారస్వామి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కుమారస్వామి సంతాప సభను ఏర్పాటు చేశారు. నల్లెల్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దాసరి సుధాకర్, కణతల నాగేందర్‌రావు, జంపాల ప్రభాకర్, పెండెం శ్రీకాంత్, శ్రీనివాస్, పాలడుగు వెంకటకృష్ణ, సోమయ్య, చంద్రశేఖర్, ఏడుకొండలు, జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న కత్తి సంపత్

టేకుమట్ల: పార్టీ మనుగడ కోసం దశాబ్దాలుగా పని చేస్తున్న తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ పార్టీలో ఆది నుంచి ప్రత్యేక క్రమశిక్షణతో పని చేస్తున్న తనపై పార్టీకి చెందిన కొందరూ ప్రెస్ మీట్లు పెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం పలువురు నిర్వహించిన ప్రెస్‌మీట్‌కు కారకులు తనకు తెలుసని, భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా క్రమశిక్షణతో పని చేస్తానని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేస్తూ పార్టీకి నష్టం వాటిల్లే ప్రయత్నం చేస్తే నష్టం ఎవరికి వస్తుందో గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, రాజిరెడ్డి, సలీమ్, మూగయ్య, కమురోద్దీన్, అభిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణరావుపై ఆరోపణలు సిగ్గుచేటు



మాట్లాడుతున్న కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు మచ్చలేని నాయకుడని, అలాంటి నాయకుడిపై బీఆర్ఎస్ పార్టీలోని చోటామోటా నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుడు అంబాల శ్రీనివాస్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీపార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సత్యనారాయణరావుపై ఆరోపణలు చేయడం కాదని, అంబేడ్కర్ సెంటర్‌లో చర్చకు వచ్చి నిజాయితీని నిరుపించుకోవాలన్నారు. మీ పార్టీ నాయకుల అక్రమాలు కేటీఆర్ సభలోనే బాధితులే బయటపెట్టారన్నారు. బీఆర్ఎస్ నాయకులు చర్చకు వచ్చే తేదీని ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, గురిజాల రవి, హఫీజ్, పృధ్వీ, కిశోర్ రెడ్డి, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా జయంతి



సాయిబాబాను ఊరేగిస్తున్న భక్తులు

టేకుమట్ల: పుట్టపర్తి శ్రీసత్యసాయి శత జయంతి వేడుకలను సత్యసాయి భజన మండలి భూపాలపల్లి, చిన్మయ మిషన్ టేకుమట్ల వారి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిలో మాడ వీధుల ఊరేగిస్తూ ప్రత్యేక గీతాలాపన చేశారు. అనంతరం భక్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రావికంటి ఉషాయాదగిరి, రంజిత్, ఒల్లాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్య పరిష్కరించాలి

వెంకటాపురం(కె): పోడు భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆలుబాక గ్రామంలో వరాలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలను ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఆదివాసీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. వెంకటేశ్వరావు, బాలకృష్ణ, లక్ష్మయ్య, సంధ్యారాణి, శెటిపల్లి లక్ష్మయ్య, హరికృష్ణ ఉన్నారు.

అధికారులకు దుప్పిపిల్ల అందజేత



దుప్పిపిల్లను సిబ్బందికి అందజేస్తున్న సర్పంచ్

చిట్యాల: మండలంలోని వరికోల్‌పల్లి గ్రామానికి చెందిన ఆకునూరి ప్రభాకర్ అనే రైతు పంట చేనులో దుప్పిపిల్ల ఎండతీవ్రతకు గురై ఆదివారం పడిఉంది. రైతు ఈ విషయాన్ని సర్పంచ్ పెండెం సాంబమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్పంచ్ అటవీ అధికారులకు సమాచారం అందించి వారికి దుప్పి పిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రతకు గురైన దుప్పి పిల్లను కాపాడిన రైతు ప్రభాకర్ ను, అధికారులకు సమాచారం అందించిన స్థానిక సర్పంచ్‌ను గ్రామస్తులు, అధికారులు అభినందించారు.

ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం



మహదేవపూర్: చలివేంద్రం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



కాటారం: చలివేంద్రం ప్రారంభిస్తున్న ఆర్టీసీ కంట్రోలర్ రాజిరెడ్డి

మహదేవపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవికాలం ప్రత్యేక చలివేంద్రంను సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్ ప్రారంభించారు. వేసవి ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ప్రయాణికులు, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, వేసవి దాహార్తి తీర్చడానికి, ఉచిత మంచినీటి కేంద్రంలో చల్లని నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేశ్, మంథని, భూపాలపల్లి ఆర్టీసీ డిపో కంట్రోలర్లు, సీనియర్ సిటీజన్స్ పన్నాల కిషన్, ఆరుట్ల వెంకటేశ్వర చారి, విశ్రాంత ఉద్యోగులు అంకమ్మ పాల్గొన్నారు.

కాటారంలో..

కాటారం: మండల కేంద్రంలోని మంథని వైపు గల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలాన్ని పురస్కరించుకొని కాటారానికి చెందిన పున్నం దేవయ్య, తాళ్లపల్లి గట్టయ్య కలిసి ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం స్వచ్ఛందంగా చలివేంద్రంను ఏర్పాటు చేశారు. సాధారణ చిరు వ్యాపారులు బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి తోడ్పాటు అభినందనీయం



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు, శ్రీనివాస్

శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని నూతన గ్రంథాలయానికి హైదరాబాద్‌కు చెందిన బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ముక్క శ్రీనివాస్ తోడ్పాటు అందించం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆ గ్రంథాలయాన్ని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి వెంకటరమణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా గ్రంథాయానికి బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రూ.50 వేల విలువైన పుస్తకాలు, బీరువాలు, టేబుల్, ఫ్యాన్లు బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడారు. గ్రంథాలయాలను విజ్ఞాన నిలయాలుగా అభివర్ణించారు. గ్రంథాలయాలకు పుస్తకాలు, ఇతరత్రా చేయూత అందించడానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. దాతలు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మీ–రమేష్ దంపతుల కుమారుడు శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థ తరపున గ్రంథాలయానికి పుస్తకాలు, ఫర్నీచర్ విరాళంగా అందించారని తెలిపారు. అనంతరం గండ్ర దంపతులు స్వచ్ఛంద సంస్థ,ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న నారాయణరెడ్డి

మల్హర్: మండలంలోని వల్లెకుంట గ్రామానికి చెందిన హరిక, మల్లయ్య, శేఖర్ తాడిచర్ల గ్రామానికి చెందిన దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274